# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 468 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.19.09.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ సోదాలు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

హైదరాబాద్‌లోని 8 ప్రాంతాల్లో ఈడీ అధికారుల తనిఖీలు. దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఈడీ తనిఖీలు. తెలంగాణ, ఏపీ, తమిళనాడుతో పాటు.. కర్నాటక, ఢిల్లీలో సోదాలు చేస్తున్న ఈడీ అధికారులు.


## 10రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

అసెంబ్లీలో 9 అంశాలపై చర్చ చేయాలని కోరిన బీజేపీ నేత విష్ణు కుమార్ రాజు –20,21,28 సెలవులు –ఈ నెల30 వరకు అసెంబ్లీ సమావేశాలు – రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 వరకు


## అమరావతి కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో తీర్మానం.. దేశంలో తొలిసారిగా ఏపీ శాసనసభ తీర్మానం. రాష్ట్ర ఆదాయానికి నష్టం కలిగినా సామజిక ప్రయోజనాల కోసం సమర్థించాం. జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రగతికి బాటలు వేస్తాయి.. జీఎస్టీ సంస్కరణల్లో ఒక దానికి రాష్ట్ర ప్రతినిధిగా బాధ్యత వహించా. సంస్కరణలను ముందుండి నడిపించిన నిర్మలా సీతారామన్ కృషి అభినందనీయం. చరిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## 'ఓజీ' బెనిఫిట్ షోకి ఏపీ ప్రభుత్వం అనుమతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతోంది. ఈ మూవీ ఈ నెల 25న రిలీజ్ కానుంది. చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెనిఫిట్ షోకి, కొన్ని రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది.

## తిరుపతి తిరుమలపై కొందరు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు.



**తిరుమలనివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

అసత్య ప్రచారాలు చేసే వారిపై నిర్ణయం తీసుకున్నాం. భూమనకు నోటీసులిచ్చేందుకు పోలీసులకు పొంతనలేని సమాధానం చెప్పారు. భూమన శనీశ్వర విగ్రహంపై అసత్య ప్రచారం చేశారు.. భూమన 23న వస్తానని పోలీసులకు చెప్పారు. సీఎం పర్యటనలో అలజడి సృష్టించేందుకు భూమన కుట్ర టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

## చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**



చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు తమ సమస్యలపై చర్చించుకుని ఏం కావాలో ప్రభుత్వానికి తెలియజేయాలని చెప్పారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు, సభ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు. కార్మికుల సంక్షేమం కోసం సినీరంగ కార్మికులకు ఏమి కావాలో చర్చించుకుని ప్రభుత్వానికి తెలియజేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారితో వివరంగా చెప్పారు. ఇటీవల నిర్మాతలతో జరిగిన సమావేశంలో సినిమా కార్మికులను విస్మరించవద్దని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సినిమా కార్మికులలో నైపుణ్యాల పెంపుకు సహకరించాల్సిందిగా నిర్మాతలను కోరానన చెప్పారు. చలనచిత్ర రంగంలో కార్మికులు నైపుణ్యాలను పెంచుకోవలసిన అవసరం ఉందని, అందుకోసం స్కిల్స్ యూనివర్సిటీలో సినిమా కార్మికుల శిక్షణ అందించే కార్యక్రమం చేపడుతామని చెప్పారు. అన్ని భాషల చిత్రాలు తెలంగాణలో షూటింగ్ జరిగేలా అందరూ సహకరించాలని, ఈ విషయంలో ముఖ్యంగా చిన్న సినిమా నిర్మాతలకు సహకరించాలని చెప్పారు. చిత్ర పరిశ్రమలో సానుకూల పని వాతావరణాన్ని చెడగొట్టుకుని సమ్మెలకు వెళ్లడం వల్ల రెండు వైపులా నష్టం జరుగుతుందని వివరించారు. సినిమా కార్మికుల తరఫున నిర్మాతలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని చెప్పారు. ప్రభుత్వం సమస్యలను సమస్యలుగానే చూస్తుందని, వ్యక్తిగత పరిచయాలు ప్రధానం కాదని స్పష్టం చేశారు. సినీ కార్మికుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని, ఈ విషయంలో తాను కార్మికుల పక్షాన ఉంటానని చెప్పారు. అయితే రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంటుందని వివరించారు. సమ్మె జరుగుతుంటే ప్రభుత్వం నిర్లిప్తంగా ఉండలేదని స్పష్టం చేశారు. అంతకుముందు పదేళ్ల పాటు సినిమా రంగంలో అవార్డులు ఇవ్వని అంశాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ తమ ప్రభుత్వం సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను బహూకరించిన విషయాన్ని వివరించారు. అదే క్రమంలో సినిమా కార్మికులకు ఆరోగ్య బీమా అందించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా సినిమా కార్మికులను పిలిచి మాట్లాడిన ముఖ్యమంత్రి లేరన్న సంగతిని ఈ సందర్భంగా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుగారితోపాటువివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్18**




తెలంగాణ ఆర్టీసీలో డ్రైవర్ శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసింది, మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,743 కాగా. ఇందులో డ్రైవర్ కొలువులు ఒక 1,000స్రామిక్ పోస్టులు 743 ఉన్నాయి, అక్టోబర్ 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరించనున్నారు. గతంలో ఈ పోస్టులను ఆర్టీసీ సంస్థ నే ఈ ఉద్యోగాల్ని భర్తీ చేసేది,కాని ఇప్పుడు ఈ డ్రైవర్, శ్రామిక్, పోస్టుల భర్తీని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కు అప్పగించారు. డ్రైవర్ పోస్టులకు 22 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు శ్రామిక్ ఉద్యోగాలకు 18 నుంచి 30 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంది, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు మూడేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది.

నోటిఫికేషన్ వివరాల్లోకి వెళ్తే..

డ్రైవర్ ఉద్యోగాలకు జీతం రూ.29,960 నుంచి స్టార్ట్ అవుతుందని పేర్కొన్నారు. ఇక శ్రామిక్ పోస్టులకు నెలకు జీతం రూ.16,550 నుంచి రూ.45,030 వరకు ఉంటుందని తెలిపారు.

డ్రైవర్ పోస్టుల్లో జిల్లాల వారీగా పోస్టులు ఇలా ఉన్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలో 21, మంచిర్యాల 24, నిర్మల్ 21, ఆసిఫాబాద్ జిల్లాలో 15 పోస్టులు ఉన్నాయి. ఇక కరీంనగర్ జిల్లాలో 12, పెద్దపల్లి జిల్లాలో 10, జగిత్యాల 11, సిరిసిల్ల 7, భూపాలపల్లి 5, ములుగులో 3 పోస్టులు ఉన్నాయి. మెదక్ 10, సిద్దిపేట 13, నిజామాబాద్ 49, కామారెడ్డి 30, ఖమ్మం 44, భద్రాద్రి కొత్తగూడెం 34, మహబూబ్ నగర్ 20, తోపాటు...

నాగర్ కర్నూల్ జిల్లాలో 20, గద్వాల 13, వనపర్తి 13, నారాయణపేట 13, నల్గొండ 31, సూర్యాపేట 22, యాదాద్రి భువనగిరి 15, వరంగల్ 29, హన్మకొండ 41, మహబూబాబాద్ 31, జనగాం 21, రంగారెడ్డి 88, మేడ్చల్ 93, వికారాబాద్ 34 ఇక అత్యధికంగా హైదరాబాద్ లో 148 పోస్టులు ఉండగా.. సంగారెడ్డి జిల్లాలో 59 పోస్టులు ఉన్నాయి.

శ్రామిక్ పోస్టుల వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లాలో 4, మంచిర్యాల 4, నిర్మల్ 4, ఆసిఫాబాద్ జిల్లాలో 3 పోస్టులు ఉన్నాయి. ఇక కరీంనగర్ జిల్లాలో 7, పెద్దపల్లి జిల్లాలో 06, జగిత్యాల 07, సిరిసిల్ల 04, భూపాలపల్లి 03, ములుగులో 02 పోస్టులు ఉన్నాయి. మెదక్ 1, సిద్దిపేట 1, నిజామాబాద్ 14, కామారెడ్డి 09, ఖమ్మం 18, భద్రాద్రి కొత్తగూడెం 14, మహబూబ్ నగర్ 04, నాగర్ కర్నూల్ జిల్లాలో 04, జోగులాంబ గద్వాల 03 , వనపర్తి 02, నారాయణపేట 02, నల్గొండ 20, సూర్యాపేట 14, యాదాద్రి భువనగిరి 10, వరంగల్ 15, హన్మకొండ 21, మహబూబాబాద్ 15, జనగాం 10, రంగారెడ్డి 77, మేడ్చల్ 81, వికారాబాద్ 29 ఇక అత్యధికంగా హైదరాబాద్ లో 129 పోస్టులు ఉండగా.. సంగారెడ్డి జిల్లాలో 52 పోస్టులు ఉన్నాయి.



## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్






సీరోల్ సెప్టెంబర్ 18(నివాస్ న్యూస్)పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను ,విద్యార్థులకు సంబందించిన స్టడీ మెటీరియల్ ను, చుట్టూ పరిసరాలు పరిశీలించారు. చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర వాటిని తనిఖీ చేసారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థుల్లో పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పట్టు సాదించేలా కంప్యూటర్ విద్యనూ బోదించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసు కుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని అందుకోసం పాఠశాల ప్రాంగణంలో అనువైన స్థలాలను గుర్తించి చదును చేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవమని, విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సీరోల్ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ పున్నంచందర్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సంతోష్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారి, ఆర్.ఐ లు సుమతి, శ్రావణి, గ్రామ పాలన అధికారి వీరస్వామి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.


## జడ్పీహెచ్ఎస్. మంథన్ గోడ్ పాఠశాలకు పీడీ.ఫిజికల్ డైరెక్టర్.పోస్టును సాంక్షన్ చేయండి.

### జిల్లా విద్యాధికారి గోవిందరాజులు కి.డీటీఎఫ్,యూ టీ ఎఫ్ సంఘాల వినతి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ ఉన్నత పాఠశాలలో 200 వరకు విద్యార్థిని,విద్యార్థులు ఉన్నప్పటికీ కూడా పాఠశాల ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా, పిడి పోస్ట్ శాంక్షన్ లో లేదు. ఈ పోస్టు లేనందువలన, దాని ప్రభావం విద్యార్థుల దినచర్య మీద, క్రమశిక్షణ మీద, శారీరకదారుఢ్య%శీ% మీద, ఆటల్లో వారి ప్రవేశం మీద తీవ్రంగా ఉంటున్నది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడల మీద ప్రత్యేకంగా శ్రద్ధను కనపరిచిన నేపథ్యంలో. మా పాఠశాలకు తప్పనిసరిగా పీడీ పోస్టు అవసరమైన స్థితి ఉన్నది. కనుక ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత పాఠశాలకు వెంటనే పీడీ పోస్టును మంజూరు చేయాల్సిందిగా, రాష్ట్ర మంత్రివర్యులు వాకటి శ్రీహరి కి విన్నవించిన పిదప వారు సానుకూలంగా స్పందించి, సంబంధిత విషయంలో దృష్టిపెట్టాలని, డీఈవో కి విషయాన్ని లిఖిత పూర్వకంగా ఫార్వర్డ్ చేశారు. అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి,డి.ఈ.వో గోవిందరాజులు కి అందించాము. డి ఈ ఓ సానుకూలంగా స్పందించి, డి ఎస్ ఈ కి ఈ విషయాన్ని తెలుపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డి ఈ ఓ ని కలిసిన వారిలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర,యూ టీ ఎఫ్ మక్తల్ మండల అధ్యక్షుడు వెంకటేష్.డీటీఎఫ్ సభ్యులు అశోక్ ఉన్నారు

## రామచంద్ర రావు కి శుభాకాంక్షలు తెలియజేసిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి





నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ: తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, అక్కల సురేష్ కుమార్ కలవడం జరిగింది

## మండల స్థాయి టి ఎల్ ఎం మేళాలో ప్రథమ బహుమతి ఎంపిపిఎస్ పాలకొయ్య తండా

### మొదటి బహుమతి గెలుచుకున్న జ్యోతిని అభినందించిన ఎంఈఓ



నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ మండల స్థాయి టి ఎల్ ఎం మేళాలో ఎంపిపిఎస్ పాలకొయ్య తండా ఉపాధ్యాయురాలు వి.జ్యోతి ప్రథమ బహుమతిని మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ..విద్యాబోధనలో సులభతరం కోసం టి ఎల్ ఎం ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థుల సర్వతో ముఖఅభివృద్ధికి, అంతర్లీనంగా ఉన్న నైపుణ్యాలను వెలుగు తీయవచ్చు అని అన్నారు.ప్రథమ బహుమతి గెలుచుకున్న ఉపాధ్యాయురాలు ను ఎంఇఓ అభినందించారు ఎంఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళి, బన్సీలాల్, లాల్ బీ, పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## టేకులపల్లి రామాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం




నివాస్ న్యూస్ టేకులపల్లి

సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి రామాలయం పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టేకులపల్లి బీజేపీ మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆలయ పరిసరాలలో చెత్త చెదారం ఊడవడం,మొక్కలు పీకడం,చెత్తను ఎత్తి కలపెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాథిరామ్ నాయక్ ...బీజేపీ సీనియర్ నాయకులు దరావత్ దారవ్ సింగ్,మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్,బీసీ మోర్చా అధ్యక్షుడు జామాలాల్, బోడా నవీన్,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో లంబాడి చలో హైదరాబాద్ అనే నినాదంతో రేపు చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద లంబాడీల ఆత్మగౌరవ సభకి కాకతీయ యూనివర్సిటీ సంపూర్ణ మద్దతు



హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 18 న్యూస్ పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న కాకతీయ యూనివర్సిటీ లంబాడి రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ ఆర్ పి - జె ఏ సి) విద్యార్థి నాయకులు. రేపు హైదరాబాదులో తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభకి కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు వరంగల్ హనుమకొండ జిల్లాల లంబాడీలు వెళ్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర లంబాడీ రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ( ఎల్ ఆర్ పి - జె ఏ సి) స్టేట్ కన్వీనర్లు డా.రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్ లు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో లంబాడీలంతా ఐక్యత చాటాలని విధంగా లంబాడీలు ఈ దేశ మూలవాసులని తెలియజేస్తూ మన ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు లంబాడీలు ఏకతాటిపై వచ్చి సభను విజయవంతం చేయాలని కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్లు మాలోత్ వెంకట్ నాయక్, రమేష్ నాయక్ లు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న లంబాడీలు సొంత ఖర్చులతో మన ఆత్మ గౌరవం చాటడం కోసం హైదరాబాద్ తరలి రావాలని పెద్ద సంఖ్యలో లంబాడీలు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు డా. వెంకటేశ్వర్లు, అశోక్ , సందీప్, కళ్యాణ్ , సుధీర్, తిరుపతి , నరేష్, వీరేందర్, అనిల్, యాకూబ్, , ఆలోజి, చరణ్ , అఖిల్ , సూర్య, కళ్యాణ్, సుమన్ నాయక్, స్నేహ, నవ్య, భరత్, శ్రీనివాస్, సుధాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు...




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కం కాలేజ్ గర్ల్స్ భవన నిర్మాణం పనులు ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. గురువారం మేడ్చల్ మండలంలోని సోమవారం గ్రామంలో నిర్మిస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని ఇంకా ఎన్ని రోజులలో పూర్తవుతుందని ఏ ఏ పనులు పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రాధాన్యత క్రమంలో అత్యవసరమైన నిర్మాణాలను ముందుగా పూర్తి చేయాలని సూచించారు డార్మెంటరీ తరగతి గదులు కిచెన్ టాయిలెట్స్ వంటి వాటిని ముందుగా పూర్తి చేసుకుని వినియోగించుకోవాలని ఆదేశించారు

బోడుప్పల్ లో ప్రైవేటు బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను దసరా సెలవుల లోపు తరలించాలని ఆర్సిఓను ఆదేశించారు నిర్మాణ పనులను చేపట్టాలని అత్యవసరమైన వాటిని ముందుగా పూర్తి చేసుకుని భవనాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు మొత్తము ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అదనంగా అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్ ఆర్ సి ఓ నాగార్జున ప్రిన్సిపల్ మమత తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి చే "బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డు" అందుకున్న వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డిని సన్మానించిన టెన్త్ క్లాస్ మిత్ర బృందం....





హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 18 న్యూస్ హనుమకొండ పట్టణంలో లెక్చరర్ గా రెండు దశాబ్దాల పాటు విద్యా బోధన చేసి అనేకమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం గల చిట్టేటి రాజేందర్ రెడ్డి, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా హనుమకొండ పట్టణంలో రాజస్థాన్-కోటా వారి వైబ్రేంట్ అకాడమీ సంస్థను స్థాపించడం జరిగింది. ఈ కాలేజీలోని విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందించడంతోపాటు, రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ స్థాపించిన అనతి కాలంలోనే అనేక మంది విద్యార్థులతో దక్షిణ తెలంగాణలోనే ప్రముఖ విద్యా సంస్థగా పేరుగాంచింది. విద్యారంగంలో విశేష కృషి చేసినందుకుగాను రాజ్ న్యూస్ వారు రాజేందర్ రెడ్డిని గుర్తించి ఈ విద్యా సంవత్సరంలో" బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రధానం చేయడం జరిగింది. రాజేందర్ రెడ్డి కి అవార్డు రావడం పట్ల తన చిన్ననాటి మిత్రులైన పదవ తరగతి 1994 -95 మిత్ర బృందం ఈ రోజున ఘనంగా సన్మానిస్తూ అభినందించడం జరిగింది. సన్మానించిన వారిలో లావుడియా రాజు నాయక్, రాజేశ్వరరావు, రాజయ్య, రఘుపతి, సత్యనారాయణ , రాజేందర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, మల్లికార్జున్, రవి, రమేష్, తిరుపతి, సుధాకర్, సుల్తాన్, రమేష్, నాగరాజు , రవి , సునీత,సౌందర్య,సునీత పాల్గొన్నారు....

## నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోకుల్ కృష్ణ కాలనీ లో ప్రపంచ వెదురు దినోత్సవం జరుపుకోవడం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంగం మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది......




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోకుల్ కృష్ణ కాలనీ లో ప్రపంచ వెదురు దినోత్సవం జరుపుకోవడం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంగం మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, అన్నం రాజు సురేష్, మా జీ వార్డు సాయినాథ్ గౌడ్, నిమ్మ ల శీను, తెల్ల శ్రీధర్, రవీందర్ రెడ్డి,మరియు నిదర సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లో పాల్గొనడం జరిగింది....

## డయేరియా విస్తరించకుండా చూడండి : సిపిఎం

గుంటూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరు నగరంలో వివిధ ప్రాంతాలలో నీటి కాలుష్యం కారణంగా డయేరియా విజంభిస్తోందని, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి నగరంలో మరింత విస్తరించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో డయేరియా బాధిత రోగులను సిపిఎం నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ ఇప్పటికే జిజిహెచ్‌లో 33 మందికి చికిత్స పొందుతుండగా మరికొంత మందికి క్యాజువాలిటీలో వైద్యం చేస్తున్నారని అన్నారు. 15వ తేదీ సాయంత్రం నుండి కేసులు నమోదవుతున్నాయని, ఇవి క్రమంగా పెరుగుతున్నాయని చెప్పారు. గతంలో పాతగుంటూరులో డయేరియాతో అనేక మరణాలు సంభవించాయని, ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో ఈ డయేరియా విజృంభణ చూస్తున్నామని అన్నారు. తాగునీటి పైపులైన్‌లు మురుగు కాల్వల్లో ఉన్నాయని, వర్షం నీరు ఆ పైపుల ద్వారా ప్రవహించి మురుగునీరు ప్రజలకు సరఫరా అవుతోందని అన్నారు. అధికారులు దీనికి శాశ్వతమైన పరిష్కారం చూడట్లేదని, ఇలాంటి కేసులు వచ్చిన సందర్భంలో హడావిడి చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ వారు కదిలి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రజలను ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. మురుగు కాల్వల్లోని వాటికి మరమ్మతులు చేయాలని, డయేరియా విస్తరించకుండా చూడాలని కోరారు.

# కె యస్ ప్రొజెక్టర్ డిజిటల్ బోధనా పరికరాలను అందజేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జిల్లా విద్యా శిక్షణా కేంద్రం, కొత్తగూడెం నందు జరిగిన కార్యక్రమం లో జిల్లాలోని 8 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకు మరియు 2 భవిత సెంటర్ ల ఐ ఈ ఆర్ పి లకు సి ఎస్ ఆర్ పథకం కింద భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారు కె యన్ ప్రొజెక్టర్ ( డిజిటల్ బోధనా పరికరాలు) లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారు ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లాలో 25 లక్షల రూపాయలు విలువ చేసే బోధనా పరికరాలను ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ పరికరాలను సంబంధిత పాఠశాలల వారు విద్యార్థులకు ఉపయోగపడేలా బోధనలో సద్వినియోగ పరుచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అంతేకాకుండా రానున్న కాలంలో మన జిల్లాలోని సుమారు 250 పాఠశాలలకు కూడా ఇదే విధంగా కె యన్ లను మంజూరు చేయమని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వారికి ప్రతిపాదించామని కలెక్టర్ తెలియ జేశారు. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతో ఈ జిల్లాకు భవిష్యత్తులో కూడా తప్పనిసరిగా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్,సైదులు, నాగరాజశేఖర్ మరియు భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మరియు బి ఈ ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై యువతకు అవగాహన కల్పించాలి: ఎస్పీ లోకేష్ గౌతమ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్ యువతకు సూచించారు. గురువారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి మహా ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోకూడదని వారు చెప్పారు. ఈ ర్యాలీ ప్రధాన రహదారుల గుండా సాగి, ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించింది.

# ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ అన్నమయ్య జిల్లాలో 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు అన్నమయ్య జిల్లా కేవీ బావి అటవీ ప్రాంతంలో 10ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ మహేశ్వర నాయుడు టీమ, స్థానిక ఎఫ్బీఓ నాగేశ్వర నాయక్ తో కలసి కోడూరు పరిధిలోని కెవి బావి ఆటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున నొక్కోడి గుండం వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. దీంతో టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేసింది. అయితే వారు తప్పించు కుని పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించి ఇద్దరిని పట్టుకో గలిగారు. వారి నుంచి 10ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వీ శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ విచారించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 11 మార్గాల్లో కొత్త రైల్వే లైన్లు - బుల్లెట్ రైళ్లు నడిపేలా హైస్పీడ్ కారిడార్లు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

రైలు అనుసంధానం లేని 11 మార్గాల్లో కొత్త లైన్ల నిర్మాణంపై రైల్వేశాఖ దృష్టి - మొత్తంగా 1,960 కి.మీ. మేర 26 ప్రాజెక్టులకు నివేదికల రూపకల్పన రాష్ట్రంలోని ఒంగోలు నుంచి దొనకొండ, దూపాడు నుంచి బేతంచర్ల, మచిలీపట్నం నుంచి నరసాపురం, రేపల్లె వంటి ప్రాంతాలకు కొత్త రైల్వే లైన్లు నిర్మించేలా సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు సిద్ధమవుతున్నాయి. ఏపీ మీదుగా హైదరాబాద్ నుంచి బెంగళూరు, హైదరాబాద్ నుంచి చెన్నైలకు బుల్లెట్ రైళ్లు నడిపేలా హైస్పీడ్ కారిడార్ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న మార్గాల్లో రైళ్ల రద్దీ ఎక్కువగా ఉండే వైపు అదనంగా మూడు, నాలుగు, ఐదు, ఆరో లైన్ నిర్మాణానికి డీపీఆర్‌లు తయారు చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1,960 కి.మీ. మేర 26 ప్రాజెక్టులకు రైల్వేశాఖ డీపీఆర్‌లు రూపొందిస్తోంది.

ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్, విజయవాడ, గుంటూరు, గుంతకల్ ఆరు డివిజన్లు ఉన్నాయి. పునర్విభజన తర్వాత సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు దక్షిణ మధ్య రైల్వేలో మిగులుతాయి. విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు ఏపీలో విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా జోన్‌లోకి వెళతాయి. ఇందులో సికింద్రాబాద్, గుంతకల్, విజయవాడ, గుంటూరు డివిజన్ల సరిహద్దుల్లో మార్పులకు ప్రతిపాదనలు వెళ్లాయి.

మొత్తంగా 26 ప్రాజెక్టుల డీపీఆర్‌లు నవంబరు, డిసెంబరు నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారు.

| ప్రాజెక్ట్ | కి.మీ. (ఏపీ పరిధిలో) |
|---|---|
| హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ | 300 |
| హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ | 464 |
| ఒంగోలు-దొనకొండ కొత్త లైన్ | 87.45 |
| దూపాడు-బేతంచెర్ల కొత్త లైన్ | 47.61 |
| మచిలీపట్నం-నరసాపురం కొత్త లైన్ | 73.99 |
| మచిలీపట్నం-రేపల్లె కొత్త లైన్ | 45.30 |
| బాపట్ల-రేపల్లె కొత్త లైన్ | 45.81 |
| పాలసముద్రం-నారాయణపురం కొత్త లైన్ | 23 |
| కాచిగూడ-చిట్యాల-జగ్గయ్యపేట కొత్త లైన్ | 10 |
| కొండపల్లి-సత్తుపల్లి కొత్త లైన్ | 4.87 |
| కొత్తగూడెం-కిరండోల్ కొత్త లైన్ | 12.31 |
| కొత్తవలస-అనకాపల్లి మధ్య బైపాస్ లైన్ | 33 |
| గుంతకల్లు వద్ద బైపాస్, రైల్ ఒవర్ రైల్ (ఆర్వోఆర్)వంతెన | 12.20 |
| పేరేచర్ల-మంగళగిరి మధ్య బైపాస్ లైన్, ఆర్వోఆర్ వంతెన | 36 |
| కాజీపేట-విజయవాడ మధ్య నాలుగో లైన్ | 36 |
| విజయవాడ-గూడూరు మధ్య నాలుగో లైన్ | 293 |
| గుంతకల్లు-బళ్లారి మధ్య నాలుగో లైన్ | 24.21 |
| వాడి-గుంతకల్లు మధ్య మూడు, నాలుగు లైన్లు | 93.82 |
| బంగార్పేట-జోలార్ పెట్టై నాలుగో లైన్ | 30 |
| గుమ్మడిపూండి-సూళ్లూరుపేట మధ్య మూడు, నాలుగు లైన్లు | 18.40 |
| సూళ్లూరుపేట-గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు | 55 |
| అరక్కోణం-రేణిగుంట మధ్య మూడు, నాలుగు లైన్లు | 43 |
| గోపాలపట్నం-దువ్వాడ మధ్య మూడు, నాలుగు లైన్లు | 10 |
| సింహాచలం నార్త్-కొత్తవలస మధ్య ఐదు, ఆరు లైన్లు | 16 |
| రాయదుర్గం-తుముకూరు రెండో లైన్ | 93 |
| లమలుగూరు-మడకశిర-హిరియూరు మధ్య రెండో లైన్ | 52 |

మొత్తం1,960 కిలో మీటర్లు

# నా రాజీనామాను ఇంకా ఆమోదించలేదు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఎం ఎల్ సి పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేసిన విషయం తెలిసిందే.అయితే తాజాగా మీడియా చిట్ చాట్లో కవిత కీలక విషయాలు వెల్లడించారు.తన రాజీనామాను ఇంకా ఆమోదించలేదని ఆమె తెలిపారు.శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందుబాటులో లేరని చెప్పారు.'రాజీనామాను ఆమోదించిన 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి.ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అంటున్నారు.నేను ఎన్నికైనప్పుడు ఆ సీటు 6 నెలలకు పైగా ఖాళీగానే ఉంది.అవసరమైతే ఛైర్మన్ ను మళ్లీ కలుస్తా'అని అన్నారు.

# ఏపీలో సచివాలయం ఉద్యోగులకు ప్రమోషన్లు




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఏపీ రాష్ట్ర సెక్రటేరియట్లో పని చేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో మరో 150 మంది ఉద్యోగులకు కూడా ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో రొయ్యల ఫిష్ రిటైల్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి




నివాస్ న్యూస్ ప్రతినిధి. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ కట్టుబాటు మంత్రి రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్, రిటైల్ రంగాలకు విస్తృత అవకాశాలు మంత్రి మత్స్యకారుల ఆదాయం పెంపు దిశగా ఆధునిక సాంకేతికత, ఎగుమతుల ప్రోత్సాహం మంత్రి హైదరాబాద్ నగరంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రొయ్యల ఫిష్ రిటైల్ కాన్ఫరెన్స్ – 2025" సమావేశానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్, రిటైల్ రంగాల అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని చేకూర్చవచ్చని పేర్కొన్నారు. రైతులు, మత్స్యకారులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని చెప్పారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచే దిశగా ఆధునిక సాంకేతిక పద్ధతులు, ఎగుమతుల ప్రోత్సాహం, మార్కెట్ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రివర్యులు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా పరిశ్రమలోని సమస్యలు, అవకాశాలపై చర్చ జరిగి, మత్స్యరంగ అభివృద్ధికి ఉపయోగకరమైన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, ప్రముఖ మత్స్య పరిశ్రమ నిపుణులు, అధికారులు, వ్యాపార ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో ఉన్నది బాధ్యతాయుతమైన ప్రభుత్వం

**పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం**

**వచ్చే నెలలోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్**

**2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం**

**సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు**

**సీఐఐ నివేదికను విడుదల చేసిన సీఎం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్**

**విశాఖ నివాస్ న్యూస్ సెప్టెంబరు 18**



పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. విశాఖలో సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ కు కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని సీఎం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందని అన్నారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారని .. దేశానికి ఆయన పెద్ద ఆస్తి అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉందని అన్నారు. 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ కూడా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటంతో పాటు ..రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆలోచనలను ప్రోత్సహిస్తామని అన్నారు. విభజన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇబ్బందులను అధిగమించామని అన్నారు. 2019-24 మధ్య రాజకీయ పరిస్థితులు, పాలనా కారణాల వల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏపీలో ఒక రెస్పాన్సిబుల్ ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

వచ్చే ఆగస్టుకు భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం

ఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని తెలిపిన సీఎం.. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని.. విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని అన్నారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

# శబరిమల ఆలయంలో 4.5 కిలోల బంగారం మాయం

**ద్వారపాలకుల విగ్రహాల తాపడం రేకుల్లో భారీ తేడా**

**విజిలెన్స్ విచారణకు ఆదేశించిన కేరళ హైకోర్టు**

**2019లో మరమ్మతుల సమయంలో వెలుగులోకి ఘటన**

**ఇది తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించిన న్యాయస్థానం**

**ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు తీరుపై అనుమానాలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**




ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలోని ద్వారపాలకుల విగ్రహాలకు చెందిన బంగారు తాపడంలో భారీగా బంగారం గల్లంతైన ఘటనపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమారు 4.54 కిలోల బంగారం మాయం కావడంపై సమగ్ర విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2019లో ద్వారపాలకుల విగ్రహాలకు కొత్తగా బంగారు తాపడం చేయించేందుకు పాత రాగి రేకులను తొలగించారు. ఆ సమయంలో వాటి బరువు 42.8 కిలోలుగా నమోదైంది. అయితే, పనుల నిమిత్తం చెన్నైలోని ఓ సంస్థకు వాటిని అప్పగించేసరికి బరువు 38.258 కిలోలకు పడిపోయింది. ఈ రెండు లెక్కల మధ్య దాదాపు 4.54 కిలోల తేడా ఉండటంపై న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "ఇది చాలా తీవ్రమైన, వివరణ లేని వ్యత్యాసం. దీనిపై కచ్చితంగా లోతైన విచారణ జరగాలి" అని జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాస్తవానికి ఈ ద్వారపాలకుల విగ్రహాలను 1999లో 40 ఏళ్ల వారంటీతో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, కేవలం ఆరేళ్లకే తాపడంలో లోపాలు తలెత్తడంతో మరమ్మతులు చేపట్టాల్సి వచ్చింది. ఈ వివాదం 2019లో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు చర్యలతో మొదలైంది. స్పెషల్ కమిషనర్‌కు గానీ, కోర్టుకు గానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే వారు ఈ బంగారు రేకులను తొలగించారు. ఓ భక్తుడి ద్వారా వాటిని చెన్నైకి పంపడం కూడా వివాదానికి దారితీసింది. ప్రస్తుతం హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు విజిలెన్స్ పరిధిలోకి వెళ్లడంతో, దర్యాప్తులో అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు బంద్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

నాలుగు రోజులుగా నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు రూ.670 కోట్లు చెల్లిస్తామన్న ఆరోగ్య శ్రీ సీఈవో ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో కొనసాగుతున్న నిరసన 2 రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామంటున్న ఆస్పత్రులు

# భారీగా కార్లతో ఏపీకి వెళ్లిన రాజగోపాల్ రెడ్డి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఏపీ మాజీ సీఎం జగన్‌ను కలవడానికి అంటూ ప్రచారం నేను గుంటూరు వెళ్తున్నాను అంటే.. మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం దానికి నేను జగన్‌ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండి – కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

# మంచిర్యాలలో నకిలీ సిగరెట్ల కలకలం



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

మంచిర్యాల పట్టణంలో గురువారం నకిలీ సిగరెట్ల వ్యాపారంపై ఇంటర్నేషనల్ కార్పొరేట్ విజిలెన్స్, పట్టణ పోలీసులు ఉమ్మడిగా దాడులు నిర్వహించారు. కృష్ణ జనరల్ స్టోర్, పవన్ కిరాణం అండ్ జనరల్ స్టోర్లలో విస్తృతంగా తనిఖీలు చేసి, నకిలీ గోల్డ్ ఫ్లాగ్ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇంటర్నేషనల్ కార్పొరేట్ విజిలెన్స్ అధికారులు నాగేశ్వరరావు, రమాకాంత్, పట్టణ ఎస్ఐ తిరుపతి పాల్గొన్నారు. ఈ ఘటనతో నకిలీ వ్యాపారుల్లో అలజడి రేగింది.

# బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో విద్యార్థులు ధర్నా.



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ నియామకం కోసం ధర్నా. స్కూలు ఓపెన్ అయ్యి నాలుగు నెలలు అవుతున్న సోషల్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు అందోళన,విద్యార్థులు ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేయడానికి ప్రయత్నించగా ఆఫీసుకు తాళం వేసి ఉండటంతో రోడ్ ఎక్కిన విద్యార్థులు,సోషల్ టీచర్ ను వెంటనే నియమించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని, పురుషోత్తము రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, "పురుషోత్తమ రెడ్డి ప్రజల మన్ననలు పొందిన మహనీయులు. ఆయన చూపిన స్ఫూర్తిదాయకమైన మార్గం ఎల్లప్పుడూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.


# గురువారం సాయంత్రం ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు (శుక్రవారం) ఢిల్లీలో జరగనున్న ఇన్వెస్టర్స్ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సమావేశంలో వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలతో ఆయన భేటీ అవ్వనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై ఆయన దృష్టి సారించనున్నారు.

# సంవత్సర వియో కం కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి స్వర్గీయ ఎన్. పురుషోత్తం రెడ్డి "సంవత్సర విమోకం" కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం.

# కే టి ఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని భారీ ర్యాలీ

రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన
రైతులు చనిపోతే కేటిఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించిన..
ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
కలెక్టర్ జోలికి వస్తే బి ఆర్ ఎస్ ని ఏజెన్సీ లో రెడ్ బుక్ లో పెడతాం అని హెచ్చరిక.
కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం.
కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం..





నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18 బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల చేత మోస పోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ ఆదివాసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేసే అధికారుల పైన ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా.. అధికారం పోయినా మార్పు రాలేదా అని కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. కలెక్టర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కే టి ఆర్, గుదవర్తి నర్సింహా మూర్తి కి వ్యతిరేకం గా గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో రైతులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, గంట సేపు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ విమర్శలు అధికార ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి మాకేం ఇబ్బంది లేదన్నారు. కానీ చేసే దివాకరా టి ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కే టి ఆర్ పైన కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. బహుళజాతి కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయం లో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని ఆయన బిఆర్ పార్టీని, కే టి ఆర్ ని నిలదీశారు. గుదవర్తి నర్సిం మూర్తి ఏజెన్సీ రైతులను కోట్ల రూపాయలకు ముంచినందుకు కే టి ఆర్ అతని ముందు శిరస్సు వంచి నమస్కరించారా ప్రశ్నించారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి ప్రజల పక్షాన నిజాయితీ గా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని తెలియజేసారు. ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు, వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు, కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చుస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఓడించినా ఇంకా మీకు బుద్ధి రాలేదా అని ఏద్దేవా చేసారు. అధికారం లో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బి ఆర్ ఎస్ పార్టీ..అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు. ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి డి శర్మ, ఎస్ ఆర్ శంకరణ్, విపి గౌతమ్, ప్రవీణ్ ప్రకాష్, గిరిధర్ , యోగితా రానా, దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్బంగా గుర్తు చేసారు. ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. యావదు ఆస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు. 1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఎటువంటి హక్కు ఇవ్వలేదని, వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఆస్తి హక్కు రద్దు అయిందని అన్నారు. ఆస్తి హక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బి ఆర్ ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు.

రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు. కలెక్టర్ చిత్ర పటానికి రైతులు మహిళలు పాలాభిషేకం చేసారు. కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కే టి ఆర్ డౌన్, డౌన్ అని నినాదాలు చేసారు. కే టి ఆర్, గుదవర్తి నర్సింహా మూర్తి రైతులకు, కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుదవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు. గుదవర్తి యావదస్తీ పైన ఆస్తుల పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు. జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ, ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ, చిలకమ్మా, సుశీల, అపర్ణ, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ప్రజలు యువత పాల్గొన్నారు..

# సూసైడ్ స్పాట్ గా ఎస్ఆర్ఐటి కళాశాల ?




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య.

ఇదే తరహాలో, ఇదే ' ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీలో సంవత్సరం క్రిందే ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకొని ఆత్మహత్య.

అప్పుడు కూడా పట్టించుకోని పోలీసులు, అధికారులు,సంఘాలు.

గతంలో ఇదే ' ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీలో కు హై సెక్యూరిటీ ఇచ్చి మరి ఆ కాలేజ్ ని కాపాడిన గత వైసీపీ ప్రభుత్వం.

ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీలో ఆత్మహత్యలు పెరిగిపోతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం.

ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు

ఈ ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీ పై ఎందుకు విచారణ జరగదు ...ఆలూరు సాంబశివారెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య కారణమా.

ఆలూరు సాంబశివారెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇతని పై చర్యలు తీసుకోవాలి అంటే టీడీపీ ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది

పిల్లల ప్రాణాలు పీటల్లా రాలిపోతున్న ఎందుకు విద్యా శాఖ మౌనం అనంతపురం జిల్లాలో విద్యా శాఖ అధికారులు మౌనం పలు అనుమానాలకు దారి తీసే విధంగా ఉంది.లి

ఆలూరు సాంబశివారెడ్డి " వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉంటూ ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించిన ఇతని పై చర్యలు తీసుకోవాలని తల్లీ తండ్రులు పెద్ద ఎత్తున పిర్యాదు చేయాలని రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి.లి

ఆలూరు సాంబశివారెడ్డి " వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంబంధించి ఎస్ఆర్ఐటి ' ఇంజనీరింగ్ కాలేజీ పై ' నోరు మెదపని లోకల్ లీడర్స్.

# ఇబ్బందులు పడుతు విధుల నిర్వహణ

సత్తెనపల్లి టౌన్ : ఏపీ అంగన్వాడి వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలనూ వర్తింప చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా ద్వితీయ మహాసభలో తొలుత యూనియన్ జెండాను జిల్లా అధ్యక్షులు మెట్టిల్దాదేవి ఆవిష్కరించారు. మరణించిన వర్కర్లకు నివాళు లర్పించిన అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ అంగన్వాడీలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.

# కలెక్టర్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి

పల్నాడు జిల్లా : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను పల్నాడు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ జెఎసి నాయకులు కొమ్మాలపాటి ప్రతాప్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.25 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని చెప్పారు. విద్యార్హతలకు అనుగుణంగా విధులు అప్పగించి, ఇంటింటి సర్వేల నుండి విముక్తి చేయాలని, మాతృ శాఖలకు బదిలీ చేయాలని కోరారు. ఆదివారాలు, పండుగలు, సెలవుదినాల్లో బలవంతపు విధులను ఆపాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, ఎఎస్ ప్రకారం ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, రికార్డు అసిస్టెంట్ కేడర్‌ను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌గా మార్చాలని, సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు చేపట్టాలని కోరారు. వీటిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు చెన్నయ్య, కరిముల్లా, ఎం.నాగేశ్వరరావు, ఆంజనేయులు, జయలక్ష్మి, ఆంజనేయులు, ఆనంద్ కుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్ టి సి లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్18**

తెలంగాణ ఆర్టీసీలో డ్రైవర్ శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీస్ నియామక మండలి బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసింది, మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,743 కాగా. ఇందులో డ్రైవర్ కొలువులు ఒక 1,000స్రామిక్ పోస్టులు 743 ఉన్నాయి, అక్టోబర్ 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరించనున్నారు. గతంలో ఈ పోస్టులను ఆర్టీసీ సంస్థ నే ఈ ఉద్యోగాల్ని భర్తీ చేసేది,కాని ఇప్పుడు ఈ డ్రైవర్, శ్రామిక్, పోస్టుల భర్తీని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కు అప్పగించారు.

డ్రైవర్ పోస్టులకు 22 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు శ్రామిక్ ఉద్యోగాలకు 18 నుంచి 30 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంది, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు మూడేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది.

నోటిఫికేషన్ వివరాల్లోకి వెళ్తే..

డ్రైవర్ ఉద్యోగాలకు జీతం రూ.29,960 నుంచి స్టార్ట్ అవుతుందని పేర్కొన్నారు. ఇక శ్రామిక్ పోస్టులకు నెలకు జీతం రూ.16,550 నుంచి రూ.45,030 వరకు ఉంటుందని తెలిపారు.

డ్రైవర్ పోస్టుల్లో జిల్లాల వారీగా పోస్టులు ఇలా ఉన్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలో 21, మంచిర్యాల 24, నిర్మల్ 21, ఆసిఫాబాద్ జిల్లాలో 15 పోస్టులు ఉన్నాయి. ఇక కరీంనగర్ జిల్లాలో 12, పెద్దపల్లి జిల్లాలో 10, జగిత్యాల 11, సిరిసిల్ల 7, భూపాలపల్లి 5, ములుగులో 3 పోస్టులు ఉన్నాయి. మెదక్ 10, సిద్దిపేట 13, నిజామాబాద్ 49, కామారెడ్డి 30, ఖమ్మం 44, భద్రాద్రి కొత్తగూడెం 34, మహబూబ్ నగర్ 20, తోపాటు...

నాగర్ కర్నూల్ జిల్లాలో 20, గద్వాల 13, వనపర్తి 13, నారాయణపేట 13, నల్గొండ 31, సూర్యాపేట 22, యాదాద్రి భువనగిరి 15, వరంగల్ 29, హన్మకొండ 41, మహబూబాబాద్ 31, జనగాం 21, రంగారెడ్డి 88, మేడ్చల్ 93, వికారాబాద్ 34 ఇక అత్యధికంగా హైదరాబాద్ లో 148 పోస్టులు ఉండగా.. సంగారెడ్డి జిల్లాలో 59 పోస్టులు ఉన్నాయి.

శ్రామిక్ పోస్టుల వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లాలో 4, మంచిర్యాల 4, నిర్మల్ 4, ఆసిఫాబాద్ జిల్లాలో 3 పోస్టులు ఉన్నాయి. ఇక కరీంనగర్ జిల్లాలో 7, పెద్దపల్లి జిల్లాలో 06, జగిత్యాల 07, సిరిసిల్ల 04, భూపాలపల్లి 03, ములుగులో 02 పోస్టులు ఉన్నాయి. మెదక్ 1, సిద్దిపేట 1, నిజామాబాద్ 14, కామారెడ్డి 09, ఖమ్మం 18, భద్రాద్రి కొత్తగూడెం 14, మహబూబ్ నగర్ 04, నాగర్ కర్నూల్ జిల్లాలో 04, జోగులాంబ గద్వాల 03 , వనపర్తి 02, నారాయణపేట 02, నల్గొండ 20,

సూర్యాపేట 14, యాదాద్రి భువనగిరి 10, వరంగల్ 15, హన్మకొండ 21, మహబూబాబాద్ 15, జనగాం 10, రంగారెడ్డి 77, మేడ్చల్ 81, వికారాబాద్ 29 ఇక అత్యధికంగా హైదరాబాద్ లో 129 పోస్టులు ఉండగా.. సంగారెడ్డి జిల్లాలో 52 పోస్టులు ఉన్నాయి.

## విజయవాడ ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ కస్టడీకి అనుమతిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు.




**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

2 రోజులు కస్టడీకి ఇస్తూ ఏసీబీ కోర్టు ఆదేశం. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు. రేపు, ఎల్లుండి మిథున్‌రెడ్డిని ప్రశ్నించనున్న సిట్ అధికారులు.

## విశాఖలో ఎయిరిండియా విమానానికి తప్పిన పెను ప్రమాదం




**విశాఖపట్నం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

విశాఖ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు హైదరాబాద్‌కు విమానం బల్దేరింది. కొంత దూరం వెళ్లాక విమానం రెక్కలో పక్షి ఇరుక్కుంది. దీంతో ఇంజిన్ ఫ్యాన్ రెక్కలు దెబ్బతిన్నాయి. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేశారు. ఘటన సమయంలో విమానంలో మొత్తం 103 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరి కోసం ఎయిరిండియా యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పై తుది నివేదిక వచ్చేది ఎప్పుడు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగి 3 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తుది నివేదిక రాలేదు. ఈ విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది, ఈ ఘటన లో మృతులకు సంబంధించిన నాలుగు కుటుంబాలు విమాన తయారీ సంస్థ బోయింగ్ పై అమెరికాలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ లో విడిభాగాల తయారీ సంస్థ హనీ వెల్ పేరును కూడా చేర్చారు. అయితే ఇప్పటివరకు ప్రమాదానికి గల కారణా లను దర్యాప్తు సంస్థలు ఇంకా బయటపెట్టలేదు. ఏఏఐబీ మాత్రం 15 పేజీల ప్రాథమిక రిపోర్టును బయ టపెట్టింది. ఈ నివేదికలో ఇంధన స్విచ్‌లు దగ్గర సమస్య వచ్చినట్లుగా పేర్కొంది.

రెండు స్విచ్‌లు ఆగిపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిన ట్లుగా పేర్కొంది. అయితే ఈ స్విచ్‌లను పైలట్ ఉద్దేశ పూర్వకంగానే ఆపేసినట్లు గా అంతర్జాతీయ మీడియా లో కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ వాదనలను పైలట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. తుది నివేదిక రాకుండా తప్పుడు కథనాలు ఎందుకు ప్రచారం చేస్తారంటూ మండిపడ్డాయి.

అయితే ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదికను ఈ ఏడాది చివరి నాటికి సమర్పించే అవకాశం ఉన్న ట్లు వర్గాలు పేర్కొన్నాయి. దర్యాప్తు చివరి దశకు వచ్చిందని.. ఈ సంవత్సరం చివరి నాటికి తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాలు మీడియాతో పేర్కొన్నాయి. రెండు బ్లాక్ బాక్స్‌లపై దర్యాప్తు ఇంకా కొనసాగు తోందని.. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ రెండింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల కే విమానం సమీపంలోని మెడికల్ హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా విమానంలో ఉన్న 241 మంది చనిపోయారు.

హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

## భారీ అగ్ని ప్రమాదం. 50 కోట్ల పైగా ఆస్తి నష్టం.




**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

రేణిగుంట ఎయిర్పోర్ట్ సమీపంలోని మునోత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనే ఫ్యాక్టరీలో ఘటన. లిథియం ఆయాన్ బ్యాటరీల కర్మాగారంలో చలరేగిన మంటలు. 9 ఫైర్ ఇంజన్లతో ఇంజన్లతో మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది. సహాయక చర్యల్లో ఏర్పేడు పోలీసులు.

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

హైదరాబాద్ బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ చర్యలు చేపట్టింది. ఈ నెల 20 నుంచి అక్టోబరు 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 7754 ప్రత్యేక సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. అంతేకాకుండా పండగలకి సొంతూళ్లు వెళ్లినవారు తిరుగుపయనంలో ఎలాంటి ఇబ్బంది పడకుండా.. అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ రద్దీకి అణుగుణంగా బస్సులు నడిపేందుకు సిద్ధమవుతోంది.

## ఆటో కార్మికుల ఔదార్యం

పాలకోడేరు : కుమదవల్లి శ్రీచైతన్య స్కూల్ బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్న యండగండి గ్రామానికి చెందిన అప్పలనాయుడు భార్యకు రొమ్ము కేన్సర్ రావడంతో తీవ్ర అనారోగ్యంతో చాలా కాలంగా మంచానికి పరిమితమయ్యారు. తమ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో అప్పలనాయుడుకు వచ్చే కొద్దిపాటి జీతంతోనే వయస్సు పైబడిన ఆ వృద్ధ దంపతులు ఇంటి ఖర్చులతో పాటు హాస్పిటల్‌కి వెళ్లి అరకొరా మందులు తెచ్చుకుని ఇంటి దగ్గరే బతుకీడుస్తున్నారు.


## హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా

ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు

విశాఖలో స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాల్టి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చుల కంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్దతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి". అని సీఎం అన్నారు.

మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా , మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా...ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ , సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్ లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## శాసనమండలిలో మనకు బలం ఉంది జగన్

వైసీపీ ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం

మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం

ప్రజా సమస్యలపై గళం విప్పాలని సూచన




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

శాసనమండలిలో పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వినియోగించుకోవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. మండలిని వేదికగా చేసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ అధ్యక్షతన లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్సీలకు జగన్ మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం అసెంబ్లీలో బీజేపీ, జనసేన, టీడీపీ అధికార పక్షంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని జగన్ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేయాలని చాలామంది సలహాలిచ్చినా,

కొందరు టీడీపీ సభ్యులను పార్టీలోకి లాక్కోవాలని చెప్పినా తాము అలా చేయలేదని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కూడా దారుణంగా ఉందని అభిప్రాయపడ్డారు. శాసనమండలిలో వైసీపీకి బలం ఉందని... ఆ బలాన్ని ఉపయోగించుకొని ప్రజా సమస్యలపై గట్టిగా గళం విప్పాలని ఎమ్మెల్సీలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

# ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఇంద్రకీలాద్రి పై దుర్గమ్మను దర్శించుకొని కొండపైన ఏర్పాట్లను పరిశీలించిన హెూం మంత్రి అనిత అనంతరం మోడల్ గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్ష నిర్వహించిన హెూం మంత్రి అనిత సమీక్ష లో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, సిపి రాజశేఖర్ బాబు, దుర్గగుడి ఈవో శీనానాయక్ సీసీ కెమెరాలు,ట్రాఫిక్,క్యూ లైన్లు, విఐపి పాస్ లు పై అధికారులతో చర్చించిన హెూం మంత్రి అనిత హెూం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు 15 లక్షల మంది భక్తులు ఈసారి దసరా ఉత్సవాలకు వస్తారని అంచనా వేస్తున్నాం .అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నాం గతంలో ఒక్క ఇన్సిడెంట్ లేకుండా దసరా ఉత్సవాలని దిగ్విజయంగా జరిపాం అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తాం మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని తెలుస్తోంది. వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం 4,500 మందితో పోలీసులతో బద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం వెయ్యి కి పైగా సిసి కెమేరాలతో పాటు ఐదు డ్రోన్లతో దసరా ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నాం భవానీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం విజయవాడ ఉత్సవ్ పై అమ్మవారి కరుణ ఉంది అమ్మతో ఎవరూ పెట్టుకోకూడదు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని దొంగ ఆఫిడవిట్లు వేశారు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నవారిపై




కేసులు పెట్టాలి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు దసరా ఉత్సవాలపైన తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు. ఏ సమాచారాన్నైనా అధికారులనుంచి అడిగి తెలుసుకోండి ఆ 11 మంది అసెంబ్లీకి రారు ఎమ్మెల్యే అవ్వాలని ఒక కల. జగన్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నాం 5 కోట్ల మంది తో ఆ 11 మందికే అవకాశం వచ్చింది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

# లోకల్ అభ్యర్థిత్వ వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్,నివాస్ న్యూస్ ప్రతినిధి ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో లోకల్ అభ్యర్థి గుర్తింపు వివాదాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వనపర్తి జిల్లా విద్యార్థి శశికిరణ్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించింది న్యాయస్థానం. ఆంధ్రప్రదేశ్ సైనిక్ స్కూల్‌లో చదివినా తనను తెలంగాణ కోటా కింద పరిగణించాలని హైకోర్టు స్పష్టంచేసింది. అడ్వకేట్ జనరల్ సమాధానంతో కేసు ముగించింది. విద్యార్థికి వెబ్ ఆప్షన్ ఇచ్చేలా, కౌన్సెలింగ్‌కు పిలవాలని హైకోర్టు




సూచించింది. సైనిక్ స్కూల్‌లో చదివిన తెలంగాణ విద్యార్థులకు పదేళ్ల వరకు రాయితీ కొనసాగించాలని ఆదేశించింది. అనంతరం పిటిషన్ డిస్పోజ్ చేసింది తెలంగాణ హైకోర్టు.

# తిరుమల అన్నదానం ట్రస్ట్‌కి ఇప్పటి వరకు రూ.2,263 కోట్ల విరాళాలు అందాయి



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

గత ఏడాది అన్నప్రసాద ట్రస్ట్‌కి రూ.274 కోట్లు విరాళంగా అందాయి.. ఈ ఏడాది ఐదు నెలల కాలంలోనే రూ.150 కోట్ల విరాళాలు అందాయి.. నిత్యం 2 లక్షల భోజనాలు భక్తులకు పంపిణీ చేస్తున్నాం.. ఏటా అన్నప్రసాద ట్రస్ట్ ద్వారా రూ.150 కోట్ల వ్యయం అవుతుంది.. కార్పస్ ఫండ్‌పై వచ్చే వడ్డీ ఆదాయంతోనే ట్రస్ట్ నిర్వహణ జరుగుతుంది-టీటీడీ ఈవో సింఘాల్

# ఐ ఎస్ ఐ ఎస్‌ఉగ్రవాద కుట్ర కేసులో కీలక పురోగతి..



**ఢిల్లీ/హైదరాబాద్ దివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

ఉగ్రవాది డానిష్ రహస్య స్థావరం గుర్తింపు.. రహస్య స్థావరంలో పొటాషియం నైట్రేట్ స్వాధీనం.. ఢిల్లీలో వరుస పేలుళ్లకు కుట్ర. కొద్దిరోజుల క్రితం జార?ండ్‌లో డానిష్ అరెస్ట్.. బోధన్‌లో హుజైఫా యమన్ అరెస్ట్.. కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఢిల్లీ పోలీసులు..

# మాజీ ప్రధాని షేకహేసీనా ఓటు వేయకుండా అడ్డకున్న ఇసి

ఢాకా : నివాస్ న్యూస్ ప్రతినిధి బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఓటు వేయకుండా ఎన్నికల కమిషన్ (ఇసి) అడ్డకుంది. ఆమె జాతీయ గుర్తింపు కార్డు(ఎన్‌ఐఎ)ను బ్లాక్ చేసినట్లు ఇసి బుధవారం తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. షేకహేసీనా ఎన్‌ఐడిని బ్లాక్ చేశామని, ఎన్‌ఐడి బ్లాక్ చేయబడిన వారు విదేశాల నుండి ఓటు వేయలేరని ఇసి కార్యదర్శి అక్తర్ అహ్మద్ తెలిపారు. అయితే విచారణ నుండి తప్పించుకోవడానికి విదేశాలకు పారిపోయిన వారు లేదా ఇతర కారణాల వల్ల వారి ఎన్‌ఐడి కార్డులు యాక్టివ్‌గా ఉంటే ఓటు వేయవచ్చని అన్నారు. మరే ఇతర పేర్లను ఆయన ప్రస్తావించలేదు. హసీనా సోదరి షేక్ రెహానా, కుమారుడు సజీబ్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్‌ల ఎన్‌ఐడిలను



కూడా బ్లాక్ చేసినట్లు సంబంధిత ఇసి అధికారిని ఉటంకిస్తూ స్థానిక మీడియా వెల్లడించింది. అయితే ఆయన పేరును చెప్పేందుకు నిరాకరించింది. వారితో పాటు షేక్ రెహానా సంతానం తులిప్ రిజ్వానా, అజ్మినా సిద్దిఖ్, మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్దిఖ్, రెహానా బావ, హసీనా మాజీ భద్రతా సలహాదారు తారిఖ్ అహ్మద్ సిద్దిఖ్, ఆయన భార్య షాహిన్, వారి కుమార్తె బుష్రా సిద్దిఖ్‌ల కార్డులను కూడా బ్లాక్ చేసినట్లు సమాచారం. విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారడంతో 2024 ఆగస్ట్5న షేక్ హసీనా బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందిన సంగతి తెలిసిందే.

# ఆంధ్రప్రదేశ్ కోసం 11 కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు..




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

మొత్తం పొడవు – 1,960 కి.మీ.

26 ప్రాజెక్టులకు సిద్ధం చేస్తున్న అధికారులు..

కీలక మార్గాలు:

హైదరాబాద్ – విజయవాడ,

విజయవాడ – చెన్నై,


గుంటూరు – నంద్యాల,

కర్నూలు – కడప,

విజయనగరం – పార్వతీపురం

పట్టణాల మధ్య కనెక్టివిటీ, సరుకు రవాణా మరియు ప్రాంతీయ వృద్ధికి దోహదపడేలా ప్రణాళికతో ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు.

# అదానీ సంస్థకు సెబీ క్లీన్ చిట్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

హిండన్ బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు జరిపిన సెబీ అదానీ గ్రూప్ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని వెల్లడించిన సెబీ ఎలాంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడలేదని స్పష్టం చేసిన సెబీ అదానీ గ్రూపుపై అభియోగాలను కొట్టేసిన సెబీ పడిన ప్రతిసారి మరింత గట్టిగా పైకి లేస్తామన్న గౌతమ్ అదానీ తమ సంస్థను నష్టపరిచేందుకు కొన్ని వర్గాల మీడియా స్వార్థ ప్రయోజనం కోసం ఆరోపణలు చేసిందని వెల్లడించిన అదానీ

# అటవీ ప్రాంతంలో భారీ గోడౌన్ – వెలుగులోకి 'రేషన్' మోసం

## రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్కు తరలిస్తున్న ముఠా - గోడౌన్లో వందలాది బియ్యం బస్తాలు, వేయింగ్ మిషన్లు స్వాధీనం



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 18**

బెస్ట్ రైస్, అన్నపూర్ణ రైస్, మ్యాంగో రైస్. బియ్యం బస్తాల మీద ఈ పేర్లను చూసి ఇవేవో పెద్ద బ్రాండ్లకు సంబంధించిన బియ్యం అనుకునేరు. అలా అనుకుంటే పప్పులో కాలేసినట్లే. ఇవి అన్నమ్మయ జిల్లా రాజంపేట ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో లభించే బియ్యం. వీటిని మంచిగా పాలిష్ చేసి తూకంలో ఒక కిలో ఎక్కువ వేసి రంగురంగుల పేర్లతో బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. పేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని, పాలిష్ పట్టి వివిధ బ్రాండ్లతో బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టైంది.

అన్నమయ్య జిల్లా రాజంపేట అటవీ ప్రాంతంలో వెలుగులోకి వచ్చిన ఘరానా మోసం ఇది. ప్రభుత్వం పేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పాలిష్ పట్టి వివిధ బ్రాండ్లతో బహిరంగ మార్కెట్కు తరలించడం జరుగుతోంది. అటవీ ప్రాంతంలో బియ్యాన్ని సరఫరా చేసేందుకు గోడౌన్, తూకం వేసేందుకు వేయింగ్ మిషన్లు, లైటింగ్ కోసం జనరేటర్ సౌకర్యం, బియ్యాన్ని నింపడం కోసం వివిధ బ్రాండ్లతో ముద్రించిన బస్తాలు అక్కడ దర్శనమిచ్చాయి.

అంతేకాకుండా వందలాది బియ్యం బస్తాలు గోడౌన్లో ఉండటం వెలుగుచూసింది. అన్నమయ్య జిల్లా రాజంపేట పుల్లంపేట మండలం సమీపంలోని ఉడుంవారిపల్లి అటవీ ప్రాంతంలో ప్రభుత్వ రేషన్ దుకాణంలోని బియ్యాన్ని బహిరంగ మార్కెట్కు తరలించే ముఠా కార్యకలాపాలు బట్టబయలు అయ్యాయి. కొందరు అక్రమార్కులు ఉడుంవారిపల్లి అటవీ ప్రాంతంలో ఎవరికీ అనుమానం రాకుండా ఒక గోడౌన్ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని అక్కడికి తీసుకెళ్లి, వాటికి పాలిష్ పట్టి వివిధ రకాల బ్రాండ్లతో బహిరంగ మార్కెట్కు తరలిస్తుండటం జరుగుతుంది. గోడౌన్లో అందుకు తగ్గ భారీ సెటప్ బయటపడింది. గోడౌన్లో వేయింగ్ మిషన్లు, జనరేటర్లు, వివిధ రకాల బ్రాండ్లతో ముద్రించిన బియ్యం బస్తాలు అక్కడ కనిపించాయి. వీటితోపాటు వివిధ రకాల బ్రాండ్లతో రవాణాకు సిద్ధంగా ఉంచిన వందలాది బియ్యం బస్తాలు ఆ గోడౌన్లో దర్శనమిచ్చాయి.


అర్ధరాత్రి సమయంలో లారీల ద్వారా బియ్యాన్ని కర్ణాటకకు తరలిస్తున్న నేపథ్యంలో, ఉడుంవారిపల్లి ప్రాంతంలో లారీలు బురదలో ఇరుక్కుపోయాయి. దీంతో ఈ స్కాం వెలుగులోకి వచ్చింది. రెవెన్యూ సిబ్బంది ఇరుక్కున్న లారీని స్వాధీనం చేసుకుని ఆరా తీశారు. చివరికి అడవిలో ఒక గోడౌన్ కనుగొన్నారు. గోడౌన్లో వందలాది బియ్యం బస్తాలు, వేయింగ్ మిషన్లు, జనరేటర్, వివిధ రకాల పేర్లతో ముద్రించిన బస్తాలు, రవాణాకు సిద్ధంగా ఉంచిన బస్తాలు భారీగా అక్కడ కనిపించాయి. గోడౌన్లో రవాణాకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేప్టట్టారు

"మాకు వచ్చిన సమాచారం ప్రకారం, మేము వచ్చి ఇక్కడ తనిఖీ చేశాం. ఇక్కడ ఒక ఇల్లు కట్టుకుని బియ్యం స్టోర్ చేసినట్లు తెలిసింది.

వీటిపైన రిపోర్టు రాసి జాయింట్ కలెక్టర్కి సమర్పించడం జరుగుతుంది. అదే విధంగా ఈ బియ్యాన్ని రాజంపేట ఎంఎల్ఎస్ పాయింట్కి తరలిస్తాము". – జి. రవికుమార్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

## శంషాబాద్ విమానాశ్రయంలో 3.38 కేజీల బంగారం పట్టివేత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్18**

3.38 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ ఐరన్ బాక్స్‌లో బంగారం తీసుకొచ్చిన నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసిన అధికారులు

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడండి

ఆకివీడు మతోన్మాద విషాన్ని విరజిమ్ముతున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు యోధుడు, మహా జ్ఞాని సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు పింకీ అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సభ ప్రారంభంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే ఏచూరికిచ్చే నిజమైన నివాళులన్నారు. సనాతన కుటుంబంలో జన్మించి అత్యంత విజ్ఞాన ప్రతిభను కనబరిచిన సీతారాం ఏచూరి నేటి యువకులకు ఆదర్శనీయమని కొనియాడారు.